
పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు


మూడోవార్డులో గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


రఘు కళాశాలలో గాంధీజీ చిత్రపటం వద్ద స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ క్యాడెట్లు


టి.నగరపాలెంలో గాంధీ మహాత్ముని విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న గ్రామస్తులు

మహాత్ముని మార్గం అనుసరణీయం

అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మాగాంధీ అని వక్తలు పేర్కొన్నారు. నిరాడంబరమైన జీవనవిధానంతో ఎందరికో మార్గనిర్దేశకులుగా నిలిచారన్నారు. ఆయన మార్గం యువతకు అనుసరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ జయంతిని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మహాత్మా నిను మరువలేం అంటూ నివాళులర్పించారు.


గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అవంతి విద్యార్థులు


తులసీ నగర్ పార్కులో గాంధీజీకి సెల్యూట్ చేస్తున్న చిన్నారులు

తగరపువలస: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం పలువురు ఆయనకు నివాళులు అర్పించారు. జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటోవార్డు గాంధీ బొమ్మ వీధిలో పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు తమ్మిన నరసింగరావు, తమ్మిన కూర్మారావు, దేవినేని విజయసారధి, గిడుతూరి మురళి, పంపాన సుబ్రహ్మణ్యం తదితరులు నివాళులు అర్పించారు.

● భీమిలి ఆదర్శహిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు, గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. గత నెల ముగిసిన హిందీ పక్షోత్సవాల విజేతలకు బహుమతులు అందించారు.

● భీమిలి మండలం టి.నగరపాలెం పంచాయతీలో సర్పంచ్ పొట్నూరు ఛాయాగౌతమి, చంద్రశేఖర్, పల్ల అప్పారావు, తమ్మిన నరేంద్ర తదితరులు గాంధీజీకి నివాళులర్పించారు.

● సీపీఐ ఆధ్వర్యంలో గుజ్జు రామునాయుడు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నాయకులు చిల్ల నరసింహులు, అల్లు బాబూరావు, కొండపు ఈశ్వరరావు, కానూరి రాంబాబు, మనుకొండ సత్యారావు నివాళులు అర్పించారు.

● చిట్టివలస కాంగ్రెస్ కార్మిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో దల్లి అప్పలరెడ్డి, మునకాల ఆదినారాయణరెడ్డి, నీలాపు శంకరరెడ్డి, చిల్ల ఆదినారాయణరెడ్డి, గొండేల అప్పారావు, గిడిజాల రమణ తదితరులు పాల్గొన్నారు.

● చెరుకుపల్లి అవంతి విద్యాసంస్థలలో గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.మురళీకృష్ణ, అధ్యాపకులు చంద్రశేఖర్, జి.చిన్నయ్య, ఎస్.హెచ్. షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

● భీమిలి మండలం దాకమర్రి రఘు విద్యాసంస్థలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బి.ఎస్. వెంకటరెడ్డి ఆధ్వర్యంలో క్యాడెట్లు గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పించి, ప్రతిజ్ఞ చేశారు.

● రెండోవార్డు జీరుపేట వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జీరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి, జాతిపతి గాంధీజీలకు నివాళులు అర్పించారు. చిల్ల బాబయ్యరెడ్డి, చిల్ల గణేష్‌రెడ్డి, జీరు భారతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: బీచ్ రోడ్డులోని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ భవన్‌లో గాంధీజీ చిత్రపటం వద్ద భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. రాణి మండా నివాళులు అర్పించారు. సిబ్బంది పాల్గొన్నారు.

● గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గాంధీ విగ్రహానికి గీతం ఇన్‌చార్జి వీసీ వై.గౌతమ్‌రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

● 4వ వార్డు మంగమారిపేట సామాజిక భవనం వద్ద మత్స్యకార నాయకులు గాంధీజీకి అంజలి ఘటించారు.

ఏపీఎస్‌పీ పోలీస్ బెటాలియన్‌లో..

పీఎం పాలెం: 6వ వార్డులోని ఏపీఎస్‌పీ పోలీస్ బెటాలియన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి 16వ బెటాలియన్ కమాండెంట్ కేవీ మురళీ కృష్ణ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సీహెచ్‌వీఎస్ పద్మనాభరాజు, అసిస్టెంట్ కమాండెంట్లు పి.సత్యానంద్, సత్యం, ఇలియ సాగర్, నారాయణరావు పాల్గొన్నారు.

● శిల్పారామంలో స్థానిక జాతర వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీజీపై దేశభక్తి గీతాలు ఆలపించారు. స్థానిక పాటల పందిరి సభ్యులు పాల్గొన్నారు.

● పీఎం పాలెం తులసీ నగర్ పార్కులో ఫ్రెండ్స్ వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పార్కులోని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు జ్యోతి కమల, స్థానిక యువకులు పాల్గొన్నారు.

భీమునిపట్నం: భీమిలిలోని మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం వద్ద మూడో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కదిరి ఎల్లాజీ, మైలిపల్లి లక్ష్మణరావు, బాకి రమణారెడ్డి, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, కొంద్రు రామసూరప్పుడు తదితరులు పాల్గొన్నారు.


గాంధీబొమ్మ వీధిలో నివాళులు అర్పిస్తున్న అక్కరమాని రామునాయుడు తదితరులు

5,7 వార్డుల్లో..

మధురవాడ: గాంధీజీ జయంతి సందర్భంగా వాంబే కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నగరాలు సామాజిక వర్గం అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, వేగి రామిరెడ్డి, పోలారావు తదితరులు ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు.

● చంద్రంపాలెం బాపూజీ కళామందిరంలో జాతీయ నాయకుల విగ్రహాల వద్ద సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా చంద్రశేఖర్, పిళ్లా శ్రీనివాసరావు, పిళ్లా సూరిబాబు, పిళ్లా అప్పన్న తదితరులు నివాళులు అర్పించారు.

● మధురవాడ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బెల్లాపు పాపారావు, శ్రీపాద వెంకటరమణ తదితరులు నివాళులు అర్పించారు.

● గాంధీజీ ఉద్యమ స్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందామని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. కొమ్మాది పెట్రోల్ బంక్ వద్ద గల పార్కులోని బాపూజీ విగ్రహం వద్ద సీపీఎం నాయకులు నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ, ఐద్వా నాయకులు డి.అప్పలరాజు, డి.కొండమ్మ, బి.భారతి, ఎ.లక్ష్మణ తదితరులు జాతిపితకు నివాళులు అర్పించారు.

పద్మనాభం: గాంధీ జయంతిని ఆర్‌వీ పురం, గంధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, గ్రామాల్లోని చెత్త నుంచి సంపద తయారీ చేసే కేంద్రాల వద్ద నిర్వహించారు. గాంధీజీకి నివాళులర్పించారు.


కాంగ్రెస్ కార్మిక సంఘ ప్రతినిధుల నివాళులు


చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు


సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల నివాళులు


నివాళులు అర్పిస్తున్న ఈడీ రాణి


బక్కన్నపాలెం పోలీస్ బెటాలియన్లో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మురళీకృష్ణ


వాంబే కాలనీలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న పోతిన శ్రీనివాసరావు తదితరులు


ఆర్‌వీ పురం హైస్కూల్లో..

క్లుప్తంగా

నేడు జాబ్ మేళా

భీమునిపట్నం: భీమిలిలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఈ నెల 3వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.మురళీకృష్ణ బుధవారం తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీతో పాటు బీఎస్సీ కెమిస్ట్రీ, డిప్లమో ఎలక్ట్రికల్, మెకానికల్, బీ ఫార్మసీ చదివిన వారు అర్హులని పేర్కొన్నారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, టెక్ విజన్ సాఫ్ట్‌వేర్, బిగ్ బ్యాస్కెట్, పేటీఎం తదితర కంపెనీల ప్రతినిధులు వస్తున్నారని, అర్హత, ఆసక్తి గలవారు పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి మూడు గుడుల్లో దసరా ఉత్సవాలు

తగరపువలస: దేవదాయశాఖ ఆధ్వర్యంలో గురువారం నుంచి 12వ తేదీ వరకు సంగివలస పోలమాంబ, ముత్యమాంబ, మరిడిమాంబ అమ్మవార్ల ఆలయంలో దసరా ఉత్సవాలు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అమ్మవార్లకు కుంకుమ పూజలు, 9,10 తేదీల్లో చండీహోమం జరిపిస్తామని ఆలయ అధికారులు తెలిపారు. ఈ నెల 20న ఆలయ ఆవరణలో మహా అన్న సమారాధన ఉంటుందని పేర్కొన్నారు. కుంకుమ పూజ, చండీ హోమాల్లో పాల్గొనే భక్తులు 79972 04589లో సంప్రదించాలని కోరారు.

'వాల్ ఆఫ్ ఇండియన్ ఐకాన్స్' ప్రారంభం


కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

భీమునిపట్నం: దేశానికి సేవలందించిన మహనీయులను గౌరవించడం మనందరి బాధ్యత అని భీమిలిలోని స్వచ్ఛంద సేవాసంస్థల సభ్యులు పేర్కొన్నారు. వారి గొప్పదనాన్ని యువతరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో బీచ్ సమీపంలో ఏర్పాటు చేసిన 'వాల్ ఆఫ్ ఇండియన్ ఐకాన్స్'ను బుధవారం ప్రారంభించారు. నేతలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవాసంస్థల సభ్యులు ముమ్మిడి శెట్టి ఆదిత్య, సూర్య శ్రీనివాస్, కాళ్ల సన్నీ, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజ సేవ చేయాలి


సేకరించిన చెత్తతో విద్యార్థులు

భీమునిపట్నం: మహాత్మాగాంధీ స్ఫూర్తితో విద్యార్థులు సమాజానికి తమ వంతు సేవ చేయాలని జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్నవాణి అన్నారు. బీచ్ వద్ద బెతనీ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అసోసియేషన్ ఆఫ్ పీపుల్ పవర్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సంయుక్తంగా నిర్వహించిన స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా గాంధీజీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీపుల్ పవర్ సంస్థ అధ్యక్షులు నిమ్మకాయల భాస్కర్, జోనల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్'


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న నిర్వాహకులు

తగరపువలస: గాంధీ జయంతి సందర్భంగా స్థానిక శ్రీబాసర లీడ్స్ స్కూల్‌లో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ రంగాలలో విశేష ప్రతిభను ప్రదర్శించి, ఆహూతులను ఆకట్టుకున్నారు. లీడ్స్ టీమ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వర్మ, ప్రతినిధి మిశ్రా విద్యార్థుల ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ పూడి రమేష్, డీన్ మజ్జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ కె.రేఖ, ప్రధానోపాధ్యాయుడు కేశవమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను అంది పుచ్చుకోవాలి

ఆర్జేడీ విజయభాస్కర్

తగరపువలస: విద్యార్థులు పరీక్షలు ఏవైనా బృందంగా చదువుకుని ఒంటరిగా పరీక్షలు రాసి విజయం సాగించాలని విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ అన్నారు. సమయం వృథా చేయకుండా అందివచ్చిన అవకాశాలను చేజిక్కించుకోవాలన్నారు. చిట్టివలస జెడ్పీ హైస్కూల్లో జరుగుతున్న ఎన్‌ఎంఎంఎస్ శిక్షణ తరగతులను ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇటీవల యువత పెడత్రోవ పడుతోందన్నారు. దేశంలో మన జిల్లా మత్తు పదార్థాల వినియోగంలో 20వ స్థానంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ సందర్భంగా శిక్షణకు సహకరిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులకు చిట్టివలస సత్యసాయి సేవాసమితి ప్రతినిధులు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు గంటాన మోహనరావు, ప్రధాన కార్యదర్శి రేక అప్పారావు, కోశాధికారి బి.అప్పారావు, ఉపాధ్యక్షుడు ఎస్పీ రవిశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


శిక్షణకు హాజరైన విద్యార్థులతో ఆర్జేడీ విజయభాస్కర్

కార్మిక నాయకుడు ఎర్రయ్యరెడ్డికి నివాళులు


ఎర్రయ్యరెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న చిల్లపేట గ్రామస్తులు

తగరపువలస: చిట్టివలస జ్యూట్‌మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం దివంగత ప్రధాన కార్యదర్శి చిల్ల ఎర్రయ్యరెడ్డి అలియాస్ తాతన్నరెడ్డి వర్ధంతి సందర్భంగా చిల్లపేట గ్రామంలో ఆయన విగ్రహం వద్ద స్థానికులు బుధవారం నివాళులు అర్పించారు. చిల్ల భాస్కరరెడ్డి, చిల్ల బాబయ్యరెడ్డి, మునకాల ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హీ సేవ'కు ప్రశంసాపత్రాలు

తగరపువలస: ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆనందపురం మండలంలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలులో విశిష్ట సేవలు అందించిన పంచాయతీ విస్తరణ అధికారి కె.రామారావుకు ప్రశంసా పత్రం లభించింది. బుధవారం సాయంత్రం మధురవాడలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. అలాగే మండలానికి చెందిన సూర రాంబాబు (ఆనందపురం), కెల్ల రమణ (గంభీరం), చందక శంకర్ (శొంఠ్యాం), పైల రామారావు (వేములవలస), పైల రాము (వెల్లంకి) గ్రీన్ అంబాసిడర్లుగా అవార్డులు అందుకున్నారు.

ఆలయాలకు శరన్నవరాత్రి శోభ


విద్యుత్ కాంతుల్లో చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయం


ప్రత్యేక అలంకరణలో దుర్గాలమ్మ అమ్మవారు


బబ్బేలమ్మ అమ్మవారు

మధురవాడ: శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మవార్ల ఆలయాలు ముస్తాబయ్యాయి. చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయం, టైలర్స్ కాలనీలోని శ్రీ విజయదుర్గా ఆలయం, ఐటీ సెజ్ జంక్షన్ మానం ఆంజనేయులు నగర్‌లోని శ్రీ లలితా త్రిపుర సుందరీ సమేత మహా కామేశ్వర స్వామి ఆలయం తదితర కోవెలలన్నీ ఉత్సవాలకు సిద్ధం అయ్యాయి. విద్యుత్ కాంతులతో వీధులన్నీ మెరిసి పోతున్నాయి.

బబ్బేలమ్మ ఆలయంలో..

పీఎం పాలెం: కారుషెడ్ బబ్బేలమ్మ అమ్మవారి దేవాలయం దసరా ఉత్సవాల శోభను సంతరించుకుంది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ తెలియజేసింది. అమ్మవారిని ప్రతిరోజూ వివిధ అవతారాల్లో అలంకరించి.. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తామని పేర్కొంది.

ముస్తాబవుతున్న మండపాలు

పద్మనాభం: గురువారం నుంచి ప్రారంభం కానున్న దేవి నవరాత్రి ఉత్సవాలకు మండలంలోని పలు గ్రామాల్లో మండపాలు సిద్ధమయ్యాయి. కోరాడ, కృష్ణాపురం, కృష్ణాపురం కాలనీ, వెంకటాపురం గ్రామాల్లో మండపాలను సిద్ధం చేశారు. అమ్మవారు కొలువుదీరనున్న ప్రాంగణాలను అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.

యథేచ్ఛగా చికెన్, మటన్ అమ్మకాలు


తగరపువలస మార్కెట్‌లో స్వాధీనం చేసుకున్న చికెన్‌పై ఫినాయిల్ వేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది


ఆనందపురం మార్కెట్‌లో విక్రయిస్తున్న మటన్

తగరపువలస: గాంధీ జయంతిని పురస్కరించుకుని చికెన్, మటన్ విక్రయాలపై బుధవారం నిషేధం విధించినా వ్యాపారులు యథేచ్ఛగా కోళ్లు, మేకలు, గొర్రెలను వధించారు. జీవహింస చేయరాదని ముందుగా నోటీసులు ఇచ్చినా సాధారణ రోజులాగే వ్యాపారులు విక్రయాలు జరిపారు. మార్కెట్లలోనే కాకుండా ప్రధాన రహదారులకు ఇరువైపులా దుకాణాలను తెరిచి, విక్రయాలు జరిపారు. దీంతో పలువురు గాంధేయవాదులు అభ్యంతరాలు వ్యక్తం చేసి జీవీఎంసీ, ఎంపీడీవో అధికారులకు ఫిర్యాదు చేయడంతో మేలుకున్న అధికారులు పారిశుద్ధ్య సిబ్బందిని వెంట బెట్టుకుని పలుచోట్ల దాడులు జరిపారు. తగరపువలస ప్రైవేట్ మార్కెట్‌లో చికెన్, మటన్‌లపై పారిశుద్ధ్య సిబ్బంది ఫినాయిల్ చల్లారు. దీంతో కొందరు నిర్వాహకులు సిబ్బందితో తగాదాలకు దిగారు. ఆనందపురం మండలంలోని అన్ని పంచాయతీలు, వేములవలస మార్కెట్‌లో చికెన్, మటన్ అమ్మకాలు సాయంత్రం వరకు జరిగాయి.

వ్యాధులతో చనిపోయిన కోళ్ల విక్రయాలు

కోళ్ల ఫారాలలో వ్యాధులు, గాయాల కారణంగా చనిపోయిన కోళ్లను విక్రయించేందుకు మార్కెట్‌లో సిద్ధంగా ఉంచిన వ్యాపారి నుంచి వీటిని స్వాధీనం చేసుకున్నారు.

శ్రీవారి సన్నిధిలో మిజోరాం గవర్నర్


కొమ్మాది: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి, గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు బుధవారం సందర్శించారు. శ్రీవారిని దర్శించుకుని, అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీటీడీ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. ప్రసాదాన్ని అందజేశారు. ఏఈవో జగన్మోహనాచార్యులు గవర్నర్‌కు సాదర స్వాగతం పలికారు.


ఆలయంలో మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు

పురందేశ్వరిని బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి

మధురవాడ: హిందువుల మనోభావాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన పురందేశ్వరిని బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సరైన ఆధారాలు లేకుండా తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని ఏ విధంగా ప్రకటన చేస్తారని సీఎం చంద్రబాబు నాయుడును సుప్రీంకోర్టు ప్రశ్నించడాన్ని యావత్ హిందూ సమాజం స్వాగతించిందన్నారు. దేశ వ్యాప్తంగా హిందూ మేధావులు 'చంద్రబాబు హిందువులకు క్షమాపణ చెప్పాలని' పెద్ద ఎత్తున డిమాండ్ చేసిన ప్రకటనలు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచాయన్నారు. అలాంటి సమయంలో దేశ అత్యున్నత న్యాయస్థానాన్నే తప్పుపడుతూ పురందేశ్వరి వ్యాఖ్యానించడంపై ఆ పార్టీ జాతీయ నాయకత్వం తక్షణమే స్పందించి ఆమెను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని కోరారు.

టోల్‌ప్లాజా సిబ్బందిపై దాడి


టోల్‌ప్లాజా వద్ద ఇరువర్గాల వాగ్వాదం

తగరపువలస: విజయనగరం జిల్లా డెంకాడ మండల పరిధి జొన్నాడ టోల్‌ప్లాజా వద్ద బుధవారం సాయంత్రం జరిగిన కొట్లాటలో పలువురు గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ నుంచి విజయనగరం వైపు వెళ్తున్న మ్యాక్సీ క్యాబ్ యజమాని నక్కా సురేష్ టోల్ ఫీజు చెల్లించకుండా ద్విచక్రవాహనాలు వెళ్లే దారిలో వెళ్తుండగా టోల్ కార్మికుడు లొడగల సురేష్ వాహనం ఫొటో తీశాడు. దీంతో వాహనం ఆపి వెనక్కి వచ్చిన నక్కా సురేష్ ఫొటో ఎందుకు తీశావని ప్రశ్నించగా ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అది కాస్తా కొట్లాటకు దారితీసింది. దీంతో మరికొంత మంది మ్యాక్సీ కాబ్ సిబ్బంది ఈ గొడవలో పాల్గొన్నట్టు తెలిసింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నక్కా సురేష్‌ను విజయనగరం ఆసుపత్రికి, లొడగల సురేష్‌ను సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రికి తరలించారు. టోల్‌ప్లాజాకు చెందిన సాయి, ఈశ్వరరావు, చిన్ని, ధనరాజ్ కూడా గాయపడ్డారు. భీమిలి సీఐ బి.సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరువైపులా కేసులు నమోదు చేశారు.